286) హిందోళవసంతం

ప॥ లలితాంగి యౌవనము లావణ్యముల ప్రోవు। అలరి యిటువలె జేసెనమ్మా ॥

చ॥ జవ్వాది మిగుల నుష్ణము మీద సంపంగి। పువ్వు గట్టినది గాన పొదలె దాపంబు।
నివ్వటిలు గొజ్జంగి నీట నొయ్యన కడిగి। దువ్వటపు బయ్యెదను దుడువరమ్మా ॥

చ॥ మృగమదము గడు వేడి మెలుత తలపట్టునకు। అగలు గూడగ వేద నగ్గలంబాయ।
బిగువైన కస్తూరి బేంట్లొయ్యనగోర। నగలించి తట్టుపును గంటరమ్మా ॥

చ॥ విరహతాపంబునకు వేరెండు గతిలేదు। పొరసి వేగించినా బోదు।
తిరువేంకటాచలాధిపుని మన్నన గాని। అరిదిమోహాము దీరదమ్మా ॥